ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం 01 సెప్టెంబర్ 2026

ఎడిటింగ్ కహానీ... పాకిస్థాన్ పరేషానీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

అంతర్జాతీయ ప్లాట్‌ఫామ్‌పై మళ్ళీ చవకబారు పైత్యాన్ చూపెట్టింది పాకిస్తాన్.. కిర్గిస్థాన్‌లో జరిగిన ఎస్సీవో సబ్‌మిట్‌లో మన పీఎం నరేంద్ర మోడీ ఫోటోలు లేకుండా క్రాప్ చేసి, షెహబాజ్ షరీఫ్ గాడు తోపు అన్నట్టు బిల్డప్ ఇచ్చింది పాక్. రౌండ్‌టేబుల్ వీడియోల మోడీని లేపేసి ఫేస్‌బుక్‌లో షేర్ చేస్తే... జనాలు పక్కా "క్రాపింగ్ నాటకం" అని కనిపెట్టేశారు. మన మోడీ సార్ ఒరిజినల్ పిక్ పోస్ట్ చేసేసరికి పాక్ ప్లాన్ రివర్స్ అయిపోయింది. షెహబాజ్ గలీజ్‌గా ఎండ్ సర్వే నిలబడ్డ అసలు రంగు బయటపడింది. డిప్లొమసీ చేయమంటే డూప్లికెట్ ఎడిటింగ్ స్కిల్స్ చూపిస్తున్నారా అని జనాలు ఆడేసుకుంటున్నారు. నెటిజన్లయితే ఒక్క అడుగు ముందుకేసి, షెహబాజ్ చేతిలో భిక్షం గిన్నె పెట్టి మరీ మీమ్స్‌తో బండకేసి బాదుతున్నారు!

వెయ్యి రోజులు కంప్లీట్... గెలిచిందెవరు?

- హామీల నుంచి హైటెక్ దాకా..
- సంక్షేమం నుంచి పొలిటికల్ సమరం దాకా!
- రేవంత్ సర్కార్‌కు 1000 రోజుల మార్క్..
- కానీ.. అపోజిషన్ మాటేందేంటే ?

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 1: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరి నేటితో 1000 రోజులు కంప్లీట్ అయ్యింది. 2023లో 'మార్పు' నినాదంతో వచ్చిన రేవంత్ సర్కార్.. ఈ వెయ్యి రోజులను 'ప్రజాపాలన--అభివృద్ధి'గా చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం 'వెయ్యి రోజుల వైఫల్యం' అంటూ కౌంటర్ ఇస్తోంది. దీంతో సర్కార్ వెయ్యి రోజుల మైలురాయి.. రాష్ట్రంలో మరోసారి పొలిటికల్ హీట్ పెంచింది.

రైతు.. మహిళ.. పేదలే టార్గెట్!

రైతు రుణమాఫీ, రైతు భరోసా, ధాన్యం కొనుగోళ్లు, సన్న వడ్లకు బోనస్‌పై ఫోకస్, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు లబ్ధి కలిగిందని కాంగ్రెస్ వర్గాల వాదన.. మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ.500కే ఎల్పీజీ సిలిండర్ పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు భరోసా అంటూ కాంగ్రెస్ చెప్పుకొస్తోంది.ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల అంశంలో కొత్త కార్డుల పంపిణీ చేపట్టామని ప్రభుత్వం చెబుతోంది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా సంక్షేమ పథకాలను మరింత ఈజీగా అందించాలన్నది సర్కార్ ప్లాన్. ఇందిరమ్మ ఇళ్లు కూడా కీలక సంక్షేమ కార్యక్రమంగా ముందుకు వచ్చింది.

జాబ్స్ విషయంలో.. యువత కళ్లన్నీ సర్కార్ వైపే!

70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రభుత్వం చెబుతోంది. మిగిలిన ఖాళీలను కూడా దశలవారీగా భర్తీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారు. అయితే.. ఉద్యోగాల సంఖ్య, నోటిఫికేషన్లు, పరీక్షల టైమింగులపై నిరుద్యోగుల్లో ఇంకా ప్రశ్నలు ఉన్నాయన్నది ప్రతిపక్షాల వాదన.

విద్య.. వైద్యం.. డెవలప్‌మెంట్ దూకుడు!

హాస్పిటళ్లు, విద్యాసంస్థలు, బ్రిడ్జీలు, ఫ్లైఓవర్లు, రోడ్లు వంటి మౌలిక వసతులపై ఫోకస్ పెట్టామని ప్రభుత్వం చెబుతోంది. హైదరాబాద్‌ను మరింత హైటెక్ సిటీగా తీర్చిదిద్దే పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంటోంది.

ఇన్వెస్ట్‌మెంట్లపై భారీ ఆశలు..

టీజీ ఐ పాస్ ద్వారా రూ.1.29 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. 2025--26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని సీఎంవో గణాంకాలు పేర్కొంటున్నాయి.

కానీ.. అపోజిషన్ మాటేందేంటే !

బీఆర్ఎస్

మాత్రం సర్కార్ వెయ్యి రోజుల పాలనను ఫెయిల్యూర్ స్టోరీ గా అభివర్ణిస్తోంది. రేపు 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టి.. కాంగ్రెస్ ఎన్నికల హామీలు, అమలు కాని వాగ్దానాలు, ప్రజా సమస్యలను జనంలోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది.బీఆర్ఎస్ సంధిస్తున్న ప్రశ్నలు ఏందంటే 420 హామీల

అమలు ఎక్కడ? నిరుద్యోగులకు ఇచ్చిన హామీల సంగతేంది? రైతుల సమస్యలు పూర్తిగా సాల్వ్ అయ్యాయా? ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల పరిస్థితి ఏందని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది..

హైదరాబాద్‌కి విదేశీ విద్య... వర్డ్ క్లాస్ చదువులతో తెలంగాణ కిలేజా!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

:మన హైదరాబాద్ నగరాన్ని 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్' చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి వేసిన స్కెచ్‌కి మైండ్ బ్లోయింగ్ రెస్పాన్స్ వచ్చింది భాయ్.. బ్రిటన్ నుంచి 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికా నుంచి 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ'లు మన హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లు పెట్టేందుకు రెడీ అయ్యాయి. ఇక ప్రఖ్యాత 'హార్వర్డ్' కూడా ఇక్కడ స్పెషల్ కోర్సులు ఇవ్వడానికి దిల్ సే ఇంట్రెస్ట్ చూపించింది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఎంఐటీ లాంటి తోపు విదేశీ యూనివర్సిటీలతో జరిపిన టాక్స్ ఫుల్ సక్సెస్ అయ్యాయని సీఎం చెప్పారు. లండన్, అమెరికా వెళ్లే పనే లేకుండా, మన గల్లీలోనే ఇంటర్నేషనల్ లెవెల్ చదువులు, సాలిడ్ ఉద్యోగాలు దక్కబోతున్నాయని తెలంగాణ పోరగాళ్ళు ఫుల్ ఖుష్ అవుతున్నారు!

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు ఊరట.. హైకోర్టు స్టే ఎత్తివేత!

2 లో

కొండా సురేఖకు ఢిల్లీ పిలుపు.. హైకమాండ్‌తో ఏం ముచ్చట? కాంగ్రెస్‌లో టెన్షన్!

2 లో

మోదీ మాస్ వార్నింగ్.. ఉగ్రవాదం 'స్ట్రాటజిక్ ఆస్తి' కాదు!

2 లో

లేడీ అఘోరీ మళ్లీ వైరల్...శ్మశానంలో షాకింగ్ వీడియోతో కలకలం!

3 లో

దాడి ఖిలాఫ్‌లో బీజేపీ జోరు..

లిబర్టీ దగ్గర నల్ల బ్యాడ్జీలతో హంగామా!

పోలీసుల అరెస్టులు, హౌస్ అరెస్టుల మధ్య నిరసన సక్సెస్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 1:

రాష్ట్ర బీజేపీ ఆఫీస్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ.. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సెంట్రల్ జిల్లా బీజేపీ లిబర్టీ వద్ద నిరసన చేపట్టింది. పోలీసులు పొద్దునే జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డిని అరెస్ట్ చేయడంతో పాటు పలువురు కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేసి స్టేషన్లకు తరలించారు. అయినా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని బీజేపీ గొంతు నొక్కాలని సర్కారు చూస్తోందని ఆరోపించారు.

అణచివేతలకు బీజేపీ జంకదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏడెల్లి అజయ్‌కుమార్‌తో పాటు సునీత, ప్రవీణ్, గణేష్, సునీల్, మనోజ్ యాదవ్, నరేష్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై విమర్శలా? ముందు మీ పాలన చూస్కో సీఎం సాబ్!

బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 1

:సీఎం రేవంత్‌రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 70 శాతం పూర్తయిన ఫ్లైఓవర్ పనులను ఇన్నాళ్లు జాప్యం చేసి.. ఇప్పుడు ఇనాగ్రేషన్ పేరుతో హడావుడి చేస్తూ కేసీఆర్‌ను విమర్శించడం ఏం బాగాలేదన్నారు. సీఎం అయ్యాక అంబర్‌పేటకు ఒక్క పెద్ద పని సాంక్షన్ చేశారా అని ప్రశ్నించారు. ప్రతి బస్తీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు.. చెత్త కుప్పలు దర్శనమిస్తున్నా అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. బడ్జెట్ లేదు, లారీలు లేవంటూ చేతులెత్తేస్తున్నారని ఆరోపించారు. కరెంటు పోతే గంటల తరబడి పరిస్థితి ఇలాగే ఉంటోందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును విమర్శించే ముందు.. మీ పాలన ఎట్లుందో ఓసారి చూస్కోండి సాబ్ అంటూ దూసరి హెచ్చరించారు.

ఇయ్యాల్టి నుంచి రాత్ భర్ బస్సు సవారీ... మన ఆర్టీసీ దోస్తానా కమాల్ ఖిలాడీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

:హైదరాబాదీ పబ్లిక్, ఇక బిందాస్ ఖాబర్.. నైట్ షిఫ్ట్ టెన్షన్ గుడ్‌బై చెప్పేస్కో.. ఇప్పటిదాకా రాత్ కా 12 బజే ఆర్టీసీ బస్సులు బంద్ అయ్యేవి, క్యాబ్‌లు-ఆటోలు ఖేల్ ఖతం చేసేవి. లేకిన్ ఆజ్ సే సీన్ మారిపోయింది, మన టీజీఎస్ ఆర్టీసీ అసలు సిసలు దమాకా చేసింది..ఇయ్యాల్టి నుంచి రాత్ భర్, సవేరే తక్ ఖాస్ నైట్ బస్సులు రోడ్ల మీద దౌడు తీస్తాయి. హైదరాబాద్ లైఫ్ లాస్ట్ బెంచ్, నైట్ షిఫ్ట్ ఆఫీస్ జానెవాలకి ఫుల్ మైండ్ బ్లోయింగ్ న్యూస్. ఏమైనా డౌట్స్ ఉంటే 99592256160 కి ఫోన్ ఖడ్కాయించొచ్చు. ఆర్టీసీ దిల్ ఖుష్ చేసేసింది, పొద్దందాకా, రాత్ భర్ ఇక నో ఫికిర్, బిందాస్ ఫిర్!

ఇందిరమ్మ ఇళ్ల లాటరీ ఖతమ్... గరీబోళ్ల కిస్మత్‌లో ఫ్లాట్ల హంగామా!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

:హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్ల ఫ్లాట్ల మొదటి విడత లాటరీ ఖేల్ ఖతమ్ అయ్యింది భాయ్.. మొత్తం 16 నియోజకవర్గాల నుంచి వచ్చిన అప్లికేషన్లలో, డ్రా తీసి కరెక్ట్‌గా 7,340 మంది లబ్ధిదారులను సెలెక్ట్ చేశారు. అయితే నేరుగా చాబీలు ఇచ్చేయకుండా, గ్రౌండ్ లెవెల్‌లో ఎంక్వైరీ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తయ్యాకే ఫ్లాట్లు ఇస్తామని హౌసింగ్ బోర్డు వీసీ వీపి గౌతమ్ సాబ్ సాఫ్ చెప్పారు. సెలెక్ట్ అయినోళ్ల పేర్లు వెబ్‌సైట్‌లో పెట్టేశారు. అనర్హులు ఉంటే ఆన్‌లైన్‌లో కంప్లైంట్ చేయొచ్చు. నియోజకవర్గం తప్పు పెట్టినోళ్లు సరిచేసుకోవాలని, లాటరీలో పేరు రాని బైలు దిల్ ఛోటా చేసుకోకుండా నెక్ట్ ప్రాజెక్టు కోసం వెయిట్ చేయాలని ఆఫీసర్లు చెప్తున్నారు!

ఓటర్లకు నోటీసులపై బీజేపీ ఫోకస్!

బీఎల్ఓలకు స్పెషల్ ట్రైనింగ్ ఇవ్వాలి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సూచనలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1:

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు నోటీసులు ఇచ్చిన తర్వాత తలెత్తుతున్న సమస్యలపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఐఏఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బీజేపీ తరపున పాల్గొన్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్.. ఓటర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి బీఎల్ఓలకు సరైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అయోమయం లేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని కోరారు.

ఇయ్యాల్టి న్యూస్
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

మార్కెట్ మళ్లీ డౌన్..
టెన్షన్‌లో ఇన్వెస్టర్లు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

దేశీయ స్టాక్ మార్కెట్లు ఇయ్యాల వరుసగా రెండో సెషన్‌లోనూ నష్టాల్లో క్లోజ్ అయ్యినయ్. బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, హెల్త్‌కేర్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో మార్కెట్‌కు దెబ్బపడింది. అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ పెరిగిన టెన్షన్‌తో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించిన్రు. సెన్సెక్స్ 12.99 పాయింట్లు తగ్గి 76,944.28 దగ్గర, నిఫ్టీ 24.60 పాయింట్లు నష్టపోయి 24,055.80 వద్ద సెటిల్ అయ్యింది. నిఫ్టీకి 24,150-24,200 కీలక రెసిస్టెన్స్ అని నిపుణులు చెబుతున్నారు. 24,000 కింద నిలిస్తే 23,900-23,800 వరకు జారే ఛాన్స్ ఉందంటున్నారు. మిడ్‌క్యాప్ 1.39 శాతం డౌన్ కాగా.. ఎఫ్ఎంసీజీ, ఐటీ షేర్లు కాస్త సపోర్ట్ ఇచ్చినయ్. గ్లోబల్ టెన్షన్స్, ఇంధన ధరలు, వడ్డీ రేట్ల అంచనాలే మార్కెట్ నెక్ట్ మూవ్‌ను డిసైడ్ చేయనున్నయ్.

సింగిల్ జడ్జి ఆర్డర్‌పై స్టే!
రంగనాథ్‌కు హైకోర్టు ఊరట..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

:హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. భూవివాదం, కోర్టు ధిక్కరణ కేసులో సింగిల్ జడ్జి ఇచ్చిన కఠిన ఉత్తర్వులపై రంగనాథ్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. వాటిపై స్టే విధిస్తూ ఆదేశాలు సస్పెండ్ చేసింది. శాంతా శ్రీరామ్ కన్నుక్షన్స్‌కు చెందిన స్థలంలో హైడ్రా చర్యలపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను సింగిల్ జడ్జి సీరియస్‌గా తీసుకుని జరిమానాతో పాటు చర్యలకు ఆదేశించారు. తాజాగా డివిజన్ బెంచ్ తీర్పుతో రంగనాథ్‌కు ఊరట లభించింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా, రంగనాథ్‌కు సపోర్ట్‌గా నిలిచారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై హైడ్రా రూల్స్ ప్రకారమే పనిచేస్తోందని స్పష్టం చేశారు.

గణేష్ ఉత్సవాలకు గ్రాండ్ ఏర్పాట్లు..
మండపాల్లో పూజలు, మొక్కల పంపిణీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1:

ఈ నెల14 నుంచి షురూ కానున్న గణేష్ ఉత్సవాలపై హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సన్నాహక భేటీ జరిగింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టర్లు, పోలీస్, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉత్సవాలు పీస్‌ఫుల్‌గా జరిగేలా మండపాల నిర్వహణ, శానిటేషన్, సెక్యూరిటీ, కల్చరల్ ప్రోగ్రామ్స్‌పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యావరణం కోసం మట్టి వినాయక విగ్రహాలనే వాడాలని మంత్రి కోరారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు మొక్కలు పంపిణీ చేయడంతో పాటు చేనేత కండువాలు ఉపయోగించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం తొలగి మంచి వర్షాలు పడాలని మండపాల్లో ప్రత్యేక పూజలు చేయాలని కోరారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ.. ఎలాంటి అనవసర ఆంక్షలు లేకుండా ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌కు ఊరట.. హైకోర్టు స్టే ఎత్తివేత!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

:తెలంగాణ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలిచే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ విధించిన మధ్యంతర స్టేను డివిజన్ బెంచ్ ఎత్తేసింది. స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. పథకాల నిలిపివేతతో వేలాది మంది పేద లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తరపు అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. ఈ సందర్భంగా కాగ్ రిపోర్టులో అసలు ఈ పథకాలపై అభ్యంతరం ఉందా? లేదంటే అమలును ఎందుకు ఆపాలని ధర్మాసనం ప్రశ్నించినట్లు సమాచారం. తాజా ఆదేశాలతో లబ్ధిదారులకు గుడ్‌న్యూస్ దక్కింది.

నేపాల్‌లో వరద బీభత్సం..
1000 దాటిన మృతులు, 4 వేల మంది గల్లంతు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

నేపాల్‌ను వరదలు ముంచెత్తినయ్. మంగళవారం నాటికి మృతుల సంఖ్య ఏకంగా 1,003కు చేరగా.. మరో 4 వేల మంది ఆచూకీ లేకుండా పోయిన్రు. ఎనిమిది జిల్లాల్లో భద్రతా బలగాలు మృతదేహాలను వెలికితీస్తుండగా.. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు దాదాపు 12 వేల మందిని సురక్షితంగా రక్షించినట్టు నేపాల్ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. నేపాల్-టిబెట్ బోర్డర్ దగ్గర మంచు, రాళ్లు విరిగిపడటం లేదా హిమపాతం కారణంగా ఆగస్టు 26న ఆకస్మిక వరదలు వచ్చినట్టు అధికారులు భావిస్తున్నారు. భోటెకోశి నది ఉధృతితో ఇళ్లు, వాహనాలు, రోడ్లు, బ్రిడ్జిలు కొట్టుకుపోగా.. జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా దెబ్బతిన్నయ్. చిత్వాన్‌లో అత్యధికంగా 321 మృతదేహాలు లభించాయి.

తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై నితిన్ నబీన్ ఫైర్.. 'ప్రజలే గుణపాఠం చెబుతరు'!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1:

తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ తీరుపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ గరం అయ్యారు. నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టైన రాంచందర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి సంఘీభావం తెలిపినట్టు 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు పాల్పడితే సర్కార్ మౌనంగా ఉంటూ.. బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్షణపై రాహుల్ గాంధీ చెప్పే మాటలన్నీ డ్రామాలేనని విమర్శించారు. తెలంగాణలో కొనసాగుతున్న 'నియంతృత్వ పాలన'కు జనం త్వరలోనే తగిన బుద్ధి చెబుతారని నితిన్ నబీన్ హెచ్చరించారు.

మహారాష్ట్ర ఓటర్ల లెక్కలో మాయ.. ఈసీపై రాహుల్ 'ఓట్ చోరీ' ఫైర్..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

మహారాష్ట్రలో సర్ తర్వాత భారీగా ఓటర్ల పేర్లు మిస్సవ్వడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈసీ, బీజేపీపై గరం అయ్యారు. ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి 2.06 కోట్లకు పైగా పేర్లు గల్లంతయ్యాయని ఆరోపిస్తూ.. ఈసీని వ్యంగ్యంగా 'ఓట్ చోరీ ఆయోగ్' అంటూ విమర్శించారు. బీజేపీ, ఈసీ తమ స్ట్రాటజీలు మార్చుకున్నా.. లక్ష్యం మాత్రం బీజేపీని గెలిపించడమేనని ఆరోపించారు. 2024 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య మహారాష్ట్రలో 39 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని, అప్పుడే తాను ఓట్ల దోపిడీపై ప్రశ్నించానని రాహుల్ పేర్కొన్నారు. ఈ వ్యవహారం ప్రజాస్వామ్యంపై ప్రభావం చూపుతోందని సోషల్ మీడియా పోస్టులో తీవ్రంగా మండిపడ్డారు.

కొండా సురేఖకు ఢిల్లీ పిలుపు.. హైకమాండ్‌తో ఏం ముచ్చట? కాంగ్రెస్‌లో టెన్షన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1:

మంత్రి కొండా సురేఖ హుటాహుటిన ఢిల్లీకి బయల్దేరడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో ఉత్కంఠ పెరిగింది. హైకమాండ్ అత్యవసర పిలుపుతో హస్తిన బాట పట్టిన సురేఖ.. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్ కూడా కోరినట్టు సమాచారం. ఇటీవల గీసుకొండలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై సురేఖ కుమార్తె సుస్మిత చేసిన కామెంట్లపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనికి సురేఖ ఇప్పటికే వివరణ ఇచ్చారు. వనపర్తి వ్యవహారంపై నివేదికతో పాటు ఆమె వివరణను టీపీసీసీ హైకమాండ్‌కు పంపిన వెంటనే ఢిల్లీ పిలుపు రావడం హాట్ టాపిక్‌గా మారింది. సురేఖపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

మోదీ మాస్ వార్నింగ్..
ఉగ్రవాదం 'స్ట్రాటజిక్ ఆస్తి' కాదు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1

: కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న ఎస్ సీ వో సదస్సులో ప్రధాని మోదీ ఉగ్రవాదంపై గట్టిగా మాట్లాడారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సమక్షంలోనే.. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ పాలసీగా వాడే దేశాలకు ఇంటర్నేషనల్ కమ్యూనిటీ గట్టి మెసేజ్ ఇవ్వాలని స్పష్టం చేశారు. "ఉగ్రవాదం ఎప్పటికీ వ్యూహాత్మక ఆస్తి కాదు" అంటూ మోదీ తేల్చిచెప్పారు. టెర్రరిజంపై డబుల్ స్టాండర్డ్స్ ఉండకూడదన్నారు. ఉగ్రవాదానికి ఫండింగ్, నియామకాలు, రాడికలైజేషన్, సేఫ్ హెవెన్స్ వంటి మొత్తం నెట్‌వర్క్‌ను కలిసికట్టుగా కూల్చేయాలని పిలుపునిచ్చారు. అలాగే అభివృద్ధి ప్రాజెక్టుల్లో దేశాల సహకారం అవసరమే కానీ.. ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు.

మన జీడీపీ దుమ్మురేపింది.. 7.8% గ్రోత్‌తో ఇండియా దూకుడు!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

భారత్ ఎకానమీ మస్త్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ వాస్తవ జీడీపీ ఏకంగా 7.8 శాతం గ్రోత్ నమోదు చేసింది. ఈ గణాంకాలపై ప్రధాని మోదీ హ్యాపీగా స్పందిస్తూ.. ఇది భారత ప్రజల కష్టానికి, సమష్టి శక్తికి నిదర్శనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సంక్షోభాలు, సప్లై చైన్ సమస్యలు ఉన్నా ఇండియా దూకుడు తగ్గలేదన్నారు. 'స్వదేశీ', 'వోకల్ ఫర్ లోకల్', 'మేడ్ ఇన్ ఇండియా'కు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆర్ బీ ఐ అంచనా వేసిన 7 శాతం కంటే తాజా వృద్ధి ఎక్కువగా నమోదైంది. ఇదే స్పీడ్ కొనసాగిస్తూ ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలపర్చాలని మోదీ కోరారు.

నల్గొండ దాడి సెగ.. రాంచందర్ రావు హౌస్ అరెస్ట్‌తో హైటెన్షన్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 1

నల్గొండ బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారం తెలంగాణ పాలిటిక్స్‌లో కాక రేపుతోంది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నల్గొండ బయల్దేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును తార్నాకలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆంక్షలు లెక్కచేయకుండా బయటకు రావడానికి ట్రై చేయడంతో అదుపులోకి తీసుకుని పోలీస్ వెహికల్‌లో తరలించారు. దీనిపై రాంచందర్ రావు కాంగ్రెస్ సర్కార్, పోలీసులపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో డెమోక్రసీ ఉందా అంటూ ప్రశ్నించారు. మరోవైపు నల్గొండలో బీజేపీ కౌంటర్ ఆందోళనలు, హైదరాబాద్‌లో బీజేపీ ఆఫీస్ ముట్టడికి కాంగ్రెస్ కార్యకర్తల యత్నంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. నిరసనలు, అరెస్టులతో రెండు పార్టీల మధ్య పొలిటికల్ ఫైట్ మరింత హీట్ ఎక్కింది.

3 వేల కిలోమీటర్ల రేంజ్.. భారత్ మిసైల్ టెస్ట్‌కు రెడీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

భారత్ తన డిఫెన్స్ పవర్‌ను మరింత స్ట్రాంగ్ చేసుకునే దిశగా మరో కీలక అడుగు వేస్తోంది. డీఆర్డీవో , స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి క్షిపణి పరీక్షకు రంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో టెస్ట్ జరిగే ఛాన్స్ ఉందని సమాచారం. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో సుమారు 2,995 కిలోమీటర్ల పరిధికి నోటమ్ జారీ చేశారు. అయితే ఏ మిసైల్‌ను పరీక్షిస్తున్నారన్నది అధికారికంగా వెల్లడించలేదు. ఇది అగ్ని-3, అగ్ని-4 లేదా తదుపరి తరం అగ్ని-6కు సంబంధించిన ట్రయల్ కావచ్చన్న ఊహాగానాలు నడుస్తున్నయ్. పరీక్ష సక్సెస్ అయితే దేశ వ్యూహాత్మక రక్షణ సామర్థ్యానికి మరింత బూస్ట్ దక్కనుంది.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బిగ్‌బాస్‌లోకి ఆ 10 మంది.. పేర్లు లీక్.. అసలు ట్విస్ట్ ఈనెల 6నే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా సెప్టెంబర్ 1

: బిగ్‌బాస్ తెలుగు-10 సెప్టెంబర్ 6న సాయంత్రం 7 గంటలకు గ్రాండ్‌గా స్టార్ట్ కానుంది. నాగార్జున మరోసారి హోస్ట్‌గా సందడి చేయనుండగా.. ఈసారి 'దశావతారం' కాన్సెప్ట్‌తో షోను రెడీ చేస్తున్నారు. తొలుత 10 మంది కంటెస్టెంట్లు ఎంట్రీ ఇస్తారంటూ టాక్ నడుస్తోంది. చైత్ర రాయ్, వర్షిణి సౌందరజన్, ముఖేష్ గౌడ, కృష్ణుడు, టెంపర్ వంశీ, నరేష్, రామ్‌ప్రసాద్, అదిత్ అరుణ్, దేబ్జానీ మోదక్, యూట్యూబర్ సుధీర్ రెడ్డి పేర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నయ్. అయితే మేకర్స్ మాత్రం వీళ్ల పేర్లను ఇంకా అఫీషియల్‌గా కన్ఫర్మ్ చేయలేదు. పైగా 'అగ్ని పరీక్ష' ద్వారా కామన్ పీపుల్‌కు కూడా ఛాన్స్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మిడ్‌వీక్, వైల్డ్‌కార్డ్ ఎంట్రీలతో గేమ్‌లో ట్విస్టులు మరింత మస్తుగా ఉండనున్నయ్. అసలు హౌస్‌లోకి ఎవరు అడుగుపెడతారో సెప్టెంబర్ 6న క్లారిటీ రానుంది.

సంప్రదాయ లుక్‌లో రిద్ధి.. చూపులన్నీ ఆటువైపే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా సెప్టెంబర్ 1:

సొగసైన సాంప్రదాయ దుస్తుల్లో రిద్ధి కుమార్ అదరగొట్టింది. సింపుల్‌గా, ఎలిగెంట్‌గా కనిపిస్తూ తన స్టైల్‌తో అందరి అటెన్షన్ కొట్టేసింది. తెరపై నటనతో ఆకట్టుకునే ఈ ముద్దుగుమ్మ.. ఫ్యాషన్ విషయంలోనూ తనదైన మార్క్ చూపిస్తోంది. ట్రెడిషనల్ లుక్‌లో రిద్ధి ఇచ్చిన పోజులు నెటిజన్లను ఇంప్రెస్ చేస్తున్నయ్. మొత్తానికి ఈ అమ్మడి అందం, స్టైల్ కలిసొచ్చి

కేర్తాకే గ్లామర్‌లో మెరిసి.. ఫ్లేమ్‌కే ఫ్యూల్ జోష్..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా సెప్టెంబర్ 1:

బోల్డ్ డెనిమ్ జంప్‌సూట్‌లో మంజరి ఫడ్నిస్ అదరగొట్టింది. స్టైలిష్ లుక్‌తో పాటు ఆకట్టుకునే చిరునవ్వుతో కెమెరాకు పోజిచ్చిన ఈ భామ.. ఫోటోకు ఫుల్ గ్లామర్ టచ్ ఇచ్చింది. యాక్ట్రెస్‌గానే కాదు సింగర్‌గానూ మెప్పించిన మంజరి.. ఈ లుక్‌తో నెట్టింట ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది. తన స్టైల్, స్మైల్‌తో ఫ్రేమ్‌ను మొత్తం రోషన్ చేసేసింది. సోషల్ మీడియాలో ఈ పిక్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది.

ఫోటోషూట్‌లో రితికా.. లుక్ అదుర్స్, ఫ్యాన్స్ ఫిదా..!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా సెప్టెంబర్ 1

:తాజా ఫోటోషూట్‌తో రితికా నాయక్ నెట్టింట ఫుల్ హంగామా చేస్తోంది. స్టైలిష్ లుక్‌లో కెమెరాకు పోజులిస్తూ అందరి అటెన్షన్ కొట్టేసింది. ఇటీవల వరుణ్ తేజ్‌తో కలిసి 'కనకరాజు'లో చైత్రగా మెప్పించిన రితికా.. ప్రస్తుతం ద్విభాషా మూవీ 'డ్యూయెట్' షూటింగ్‌లో బిజీగా ఉంది. అటు సినిమాలు, ఇటు ఫ్యాషన్ ఫోజులతో ఈ భామ ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ ఇస్తోంది.

లేడీ అఘోరీ మళ్లీ వైరల్...

శ్మశానంలో షాకింగ్ వీడియోతో కలకలం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

ఒకప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన లేడీ అఘోరీ అలియాస్ శ్రీనివాస్.. జైలు జీవితం తర్వాత నార్త్‌కు మకాం మార్చినట్టు ప్రచారం జరుగుతోంది. తాజాగా శ్మశానంలో తీసినట్టు చెబుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. కాలుతున్న చితి దగ్గర మానవ శరీర భాగాలను తీసుకుని తింటున్నట్టు వీడియోలో కనిపిస్తోంది. అంతేకాదు.. తనను తాను మంత్రగాళ్లను ఎదురించిన వ్యక్తిగా చెప్పుకుంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. శ్మశానంలో గడపడమే తన పని అంటూ పేర్కొంది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఆమెను మరోసారి అదుపులోకి తీసుకోవాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. అయితే వీడియో నిజస్వరూపం, ప్రదేశం, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది.

రష్మికకు కౌంట్‌డౌన్.. 'మైసా' డేట్ ఫిక్స్..

పోస్టర్‌తో దుమ్మురేపిన నేషనల్ క్రష్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా సెప్టెంబర్ 1

: నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా'పై అంచనాలు మస్త్ పెరిగినయ్. ధైర్యవంతురాలైన గిరిజన మహిళగా రష్మిక.. తన అడవి, గోండు జాతి జనం కోసం ఆక్రమణదారులతో చేసే పోరాటమే కథ. యాక్షన్ సీన్‌లో చిన్న గాయం కావడంతో షూటింగ్‌కు బ్రేక్ పడినా.. తాను కోలుకున్నానని రష్మిక చెప్పడంతో ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు. తాజాగా రిలీజ్ చేసిన పవర్‌ఫుల్ పోస్టర్‌లో చీరకట్టులో.. ఓ చేతికి విరిగిన సంకెళ్లు, మరో చేతిలో ఈటెతో రష్మిక రౌద్ర అవతార్‌లో అదరగొట్టింది. 'మైసా' నవంబర్ 27, 2026న నాలుగు భాషల్లో వరల్డ్‌వైడ్ రిలీజ్ కానుంది. ఈ పోస్టర్ ఇప్పుడు సోషల్ మీడియాలో షేక్ చేస్తోంది.

చీరే తాడైంది..

21 ప్రాణాలకు ఊపిరైంది..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

నేపాల్‌లో వరదలు, కొండచరియల బీభత్సం మధ్య తమిళనాడుకు చెందిన 21 మంది మానససరోవర్ యాత్రికులు తృటిలో ప్రాణాలు దక్కించుకున్నారు. 57 మంది మూడు బస్సుల్లో వెళ్తుండగా.. రసువా జిల్లాలో ఒక్కసారిగా బురద, రాళ్లు, వరద ఉధృతంగా దూసుకొచ్చాయి. బస్సు దిగి కొండపైకి ఎక్కుతుండగా.. జారే బురదతో అడుగు ముందుకేస్తే వెనక్కి జారిపోతున్న పరిస్థితి. అప్పుడే పూంగొడి తన చీరను కిందికి తాడులా వేలాడదీశారు. దాన్ని, అక్కడి కేబుల్ వైర్‌ను పట్టుకుని 21 మంది ఒక్కొక్కరుగా పైకి చేరారు. నడవలేని మహిళను చీరతో పైకి లాగారు. గంటన్నర పోరాటం తర్వాత క్యాంప్‌కు చేరిన యాత్రికులను హెలికాప్టర్‌లో కాఠ్‌మాండూకు తరలించి.. అక్కడి నుంచి సురక్షితంగా చెన్నై చేర్చారు.

రూ.20 లక్షల హైక్‌కు నో.. 'లైఫ్ ఫస్ట్' అన్న బెంగళూరు టెక్కీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 1:

ఏడాదికి రూ.45 లక్షల జీతం.. ప్రమోషన్ వస్తే రూ.65 లక్షలకు పైగా.. అంటే ఏకంగా రూ.20 లక్షల ఎక్స్‌ట్రా. అయినా బెంగళూరుకు చెందిన 31 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఈ ఆఫర్‌కు నో చెప్పిండు. ప్రమోషన్‌తో అమెరికా టీమ్‌తో వారానికి నాలుగు నైట్ కాల్స్, తరచూ ట్రావెల్స్, డబుల్ టీమ్ బాధ్యతలు, వీకెండ్ డ్యూటీలతో పర్సనల్ లైఫ్‌కు టైమ్ ఉండదని భావించిండు. వచ్చే ఏడాది పిల్లల కోసం ప్లాన్ చేస్తున్న ఈ టెక్కీ.. రోజూ వ్యాయామం, వారానికి ఓసారి తల్లిదండ్రులతో డిన్నర్ వంటి తన రొటీన్‌ను వదులుకోవడం ఇష్టం లేక భారీ హైక్‌ను కూడా త్యాగం చేసిండు. తండ్రి షాక్ అయినా.. సోషల్ మీడియాలో మాత్రం ఈ నిర్ణయానికి మస్త్ సపోర్ట్ దక్కుతోంది. డబ్బు కంటే టైమ్, ఫ్యామిలీ, లైఫ్ కూడా ఇంపార్టెంట్ అంటున్నారు నెటిజన్లు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396